జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం | 9 | మే. 2025 | పేజీలు 5

# జాలరీ కి చిక్కిన అరుదైన చేప...!

**నేలకొండపల్లి, మే 8 (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి ఏటిలో జాలరికి అరుదైన చేప చిక్కింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఉపేందర్ అనే జాలరి రోజు మాదిరిగానే స్థానిక ఏటిలో చేపల కోసం వలను విసరగా... అందులో అరుదైన చేప చిక్కింది. దెయ్యంబేరు అనే సముద్రం చేప చిక్కినట్లు మత్స్యకారుడు తెలిపారు. అరుదైన చేప ను స్థానికులు పెద్ద సంఖ్యలో తిలకించారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటీ సి.ఎం., వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసియూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందు బాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తిస్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తు న్నారు. వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తు న్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్ లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖామాత్యులకు వినతిపత్రం అందజేశారు. తనిఖీల్లో అదనపు కలెక్టర్‌లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచా లకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణీన్ద్రదర్ రెడ్డి, ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లి రోజు వేళ సుప్రభాత సేవ

**శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకున్న పొంగులేటి దంపతులు**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి - మాధురి దంపతులు భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామిని గురువారం దర్శించుకున్నారు. పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలో స్వామివారి సుప్రభాత సేవకు హాజరయ్యారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చి గోత్ర నామాలతో పూజలు చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి దంపతులు ఐటీసీ గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పోతిరెడ్డి వేంకటేశ్వర రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలి



**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలి**

**వైద్య శాఖపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సి.ఎం., వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** గురువారం డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ పని తీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య శాఖ పని తీరును జిల్లా కలెక్టర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు, వైద్య కళాశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేయాల్సిన ఏర్పాట్ల ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో తయారు చేసి సమర్పించాలని

- మిగతా 4లో

## జాతీయ ఆరోగ్యమిషన్ విభాగంలో తాత్కాలిక అవుట్సోర్సింగ్ పోస్టు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ఖమ్మం, జాతీయ ఆరోగ్యమిషన్ విభాగంలో తాత్కాలిక అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సపోర్ట్ ఇంజనీర్స్ (3) పోస్ట్ లు మరియు సైకియాట్రిస్ట్ (1) పోస్ట్ భర్తీ కి దరఖాస్తులు కోరడమైనది. సపోర్ట్ ఇంజనీర్స్ (3) పోస్ట్ కొరకు 26 దరఖాస్తులు మరియు సైకియాట్రిస్ట్ (1) పోస్ట్ కొరకు 4 దరఖాస్తులు అభ్యర్థుల నుండి స్వీకరించబడినవి.సపోర్ట్ ఇంజనీర్స్ మరియు సైకియాట్రిస్ట్ పోస్టల ప్రొవిజీనల్ మెరిట్ లిస్టులను జిల్లా అధికారిక వెబ్సైటు నందు https://khammam.telangana.gov.in అందుబాటులో ఉంచబడినది. సపోర్ట్ ఇంజనీర్స్ మరియు సైకియాట్రిస్ట్ పోస్టలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలు తప్పుగా నమోదు చేయబడితే తేది.09.05.2025 ఉదయం 10.30 గం!! నుండి తేది.12.05.2025 సాయంత్రం 05.00 గం!! వరకు సంబందిత సర్టిఫికేట్లను జతపరిచి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ఖమ్మం నందు అందజేయగలరు.

## ఏమోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో మిస్టు కళాశాల ఎం. ఓ.యు.

**సత్తుపల్లి, మే 8 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ గురువారం హేమోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం ఓ యూ ఒప్పందం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలియజేశారు. ఈ ఒప్పందం ద్వారా రెండు సంవత్సరాల కాలవ్యవధిలో (2025 - 2027) బీటెక్ సిఎస్సి , సిఎస్ఎం విద్యార్థులకు వివిధ రకాల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాముల ద్వారా ఇంటర్నేషనల్ ఇంటెన్షిప్లు, ప్లేస్మెంట్స్ పొందడానికి ఎంతగానో ఉపయోగ పడుతుంది. ఈ హేమోటిక్ కంపెనీ ద్వారా పైతాన్ డెవలప్మెంట్,మిషన్ లెర్నింగ్ మరియు ఏఐ యాప్ డెవలప్మెంట్ కోర్సులను విద్యార్థులకు శిక్షణ ద్వారా నేర్పించడం జరుగుతుంది అని, ఒప్పందం సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తీసిపోకుండా తమ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన తరగతి గది బోధనతో పాటు అదనపు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లను నేర్పించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు త్వరగా పొందవచ్చు అన్నారు. ఈ ఒప్పందంలో కళాశాల ప్రిన్సిపల్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు, చైర్మన్ శ్రీ కంచర్ల సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఏ బి శ్రీనివాస్ రావు, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ,ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, సిఎస్సి విభాగం అధిపతి శ్రీ పి మారేశ్వర రావు , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి రాఘవ రాజు , వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.




## కారేపల్లిలో సిపిఎం ఆధ్వర్యంలో భారత సైన్యానికి సంఘీభావం

**కారేపల్లి, మే 8, ప్రజా జ్యోతి :** ఉగ్రవాదాన్ని అణచాలనే ఉద్దేశంతో భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ కు %జ్రావీ% సింగరేణి మండల కమిటీ సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారత సైన్యానికి సంఘీభావ కార్యక్రమం నిర్వహించింది. కారేపల్లి బస్టాండ్ సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉగ్రవాదం చాలా ప్రమాదమని మెజారిటీ,మైనారిటీ ఏ ఉగ్రవాదమైన నిర్ధాక్షిణ్యంగా అణిచివేయాలని పేర్కొన్నారు. ఎలాంటి జననష్టం, అమాయక పౌరులు మరణించకుండా భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై జరిపిన దాడి అద్భుతమైన దని దీనికి భారత ప్రజలందరూ మద్దతు తెలియజేస్తున్నారని అందుకు సిపిఎం పార్టీ భారత సైన్యానికి అభినందనలు తెలియజేస్తున్నదని వారన్నారు. భారతదేశం మతసామరస్యానికి నిలయమని ఆ మతసామరస్యాన్ని చెడగొట్టే విధంగా ఉగ్రవాదం వ్యవహరిస్తున్నదని భారత ప్రజలు,ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాక్ సైన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన భారత పౌరులకు జోహార్లు తెలియజేస్తూ భారత సైన్యానికి రెడ్ సెల్యూట్ తెలియజేస్తున్నామని అన్నారు. ఉగ్రవాదం,మతోన్మాదం అభివృద్ధికి వ్యతిరేకమైనవని అనైక్యతను పెంచి పోషిస్తుందని,ప్రజలను విభజించి ఉన్మాదాన్ని రెచ్చగొట్టి మూఢనమ్మకాలు, అరాచకం ప్రభలేలా చేస్తుందని



శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా దీన్ని ఎదుర్కోవాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు అన్ని వర్గాలను సమాన దృష్టితో చూస్తూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్, మండల కమిటీ సభ్యులు ముండ్ల ఏకాంబరం, అన్నవరపు కృష్ణ, కరకపల్లి రాయమల్లు, ముక్క సీతారాములు, శ్రీరాములు,తిరపయ్య, రాయుడు,%ాఖ% బందేలి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నుండి హైదరాబాదు పగలు అదనంగా మూడు ఏసీ బస్సులు

### డిప్యూటీ ఆర్ ఎం మల్లయ్య

**సత్తుపల్లి, మే 8 (ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి డిపో నుండి దేలో ప్రతిరోజు అదనంగా మూడు రాజధాని ఏసీలు హైదరాబాద్ కు నడుపుతున్నట్లు ఆర్టీసీ ఖమ్మం రీజినల్ డిప్యూటీ ఆర్ ఎం మల్లయ్య తెలిపారు. గురువారం కల్లూరు, వి ఎం బంజర, సత్తుపల్లి, మండలపల్లి, అశ్వారావుపేట బస్టాండుల ను తనిఖీ చేసిన అనంతరం సత్తుపల్లిలో బస్టాండ్ ను, డిపో ను పరిశీ లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం వేసవిలో పగలు కూడా ఏసీ బస్సులు నడపాలని సంకల్పంతో 3బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి నుండి ఉదయం 10 గంటలకు రాజధాని ఏసి బిహెచ్ఇఎల్ వరకు అదేవిధంగా 11:30 గంటలకు సత్తుపల్లి నుండి ఎంజీబీఎస్ రాజధాని ఏసి, మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు ఎంజీబీఎస్ రాజధాని ఏసీలు నడుపుతున్నట్లు ఆయన వివరించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికుల సౌకర్యం అన్ని బస్టాండ్లలో చల్లని మంచినీరు అందించేందుకు వాటర్ ఫ్రిజ్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



అన్నపురెడ్డిపల్లి, పాల్వంచ, కొత్తగూడెం ప్రయాణించి ప్రయాణికుల సౌకర్యం అదనంగా ఒక షెడ్డు ని ఏర్పాటు చేసి అతను ఫ్లాట్ ఫామ్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి , అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి , అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో పాటదారులు పైకం చెల్లించాలి

### ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్

**కారేపల్లి, మే 8, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో గల కోట మైసమ్మ దేవాలయం నందు గురువారం జరిగిన దుకాణాల సముదాయం, కొబ్బరి చిప్పలు, టెంటు సామాన్లకు సంబంధించి జరిగిన వేలం పాటలు నిర్వహించారు. గతం కంటే స్వల్పంగా ఆదాయం పెరిగింది. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం. అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఈవో వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో వేలంపాటలు నిర్వహించారు. ఒక సంవత్సరనకు ఆలయంలో కొబ్బరి చిప్పలు కు సంబంధించి గుగులోతు నవీన్ 15,500 రూపాయలకు దక్కించుకున్నారు. అదేవిధంగా దుకాణాల సముదాయాలకు సంబంధించి గతంలో సంవత్సరానికి ఒక దుకాణానికి 21 వేల 800 ఉండగా వేలం పాటలో ఒక్కొక్క షాపుకు 31,800 రూపాయలుగా నిర్ణయించారు. టెంట్ సామాన్లు సరఫరాకు సంబంధించి నిర్వహించిన వేలంలో గుగులోతు దస్రు మూడు లక్షల 15వేల రూపాయలకు



హెచ్చు పాట పాడి దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం 65 వేల రూపాయల ఆదాయం 65000 పెరగగా దుకాణాల సముదాయానికి నెలకు 3000 రూపాయలు అదనంగా సమకూరనున్నాయి. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్, ఈవో లు మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొన్న పాటదారులు నిబంధనలకు అనుగుణంగా పైకం సకాలంలో చెల్లించాలన్నారు. లేకపోతే తిరిగి వేలం పాటలు ఉంటాయన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం శాఖ సిబ్బంది పగడాల మోహనకృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంపై అధికారులతో సమీక్ష

## మండల అధికారులతో సమావేశమైన డిప్యూటీ సీఈవో శిరీష




**కారేపల్లి, మే 8, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామాల్లోమురికి నీరు పోయే చోట సోక్ పెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష అన్నారు. గురువారం సింగరేణి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మండల అధికారులు ఎంపీడీవో సురేందర్,ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, ఏపీఓ సుధీర్ లతో సమావేశమై రాజీవ్ యువ వికాస పథకంపై సమీక్ష నిర్వహించారు.అదేవిధంగా గ్రామాల్లో ఉన్నటువంటీ పంచాయతీ కార్యాలయాల్లోకమ్యూనిటీ సోకుపిట్ ఏర్పాటు చేయాలని,గ్రామాల్లో మరుగుదొడ్లు లేని వారికి మరుగుదొడ్లు ప్రపోజల్స్ తయారు చేయాలని సూచించారు.అదేవిధంగా రైన్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను ప్రజల అవసరమైన వారికి ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని,గ్రామాల్లోని మురికి కాలువలు నీళ్లు పోలిచోయే చోట పెద్ద సోకుపిట్లు నిర్మించాలనిఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది,ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ

**తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబులు**

**భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**బోనకల్ మండలం బోనకల్, పెద్ద బీరవెల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం బోనకల్, పెద్ద బీరవెల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల,






రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు.హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బోనకల్ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 58, పెద్ద బీరవెల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 200 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి ప్రసన్నను ఆశీర్వదించిన గుమ్మా రోశయ్య యాదవ్



**తల్లాడ, మే 8 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలో యదవసంగం నేత రాజబోయిన సైదులు, నాగమల్లేశ్వరి దంపతుల పుత్రిక లక్ష్మీప్రసన్న ప్రధానం వేడుక జరిగింది. కార్యక్రమానికి తెలంగాణా యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్ హాజరై నూతన వదువును ఆశీర్వదించారు. వారి వెంట తెలంగాణా యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు కోడి లింగయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మాల్సూర్ యాదవ్, జిల్లా నాయకులు వాకదాని రామక్రిష్ణ యాదవ్, తల్లాడ మండల అధ్యక్షులు రాచబంటి వంశీ యాదవ్, నాయకులు మద్దెబోయిన పంపాద్రి యాదవ్, రాచబంటీ చందుయాదవ్, లింగయ్యయాదవ్, గుమ్మా సైదులు యాదవ్ పాల్గొన్నారు.

## గ్రేట్ విజన్ క్లబ్ నూతన అధ్యక్షులుగా జాల పుల్లారావు



**తల్లాడ(వైరా), మే 8 (ప్రజా జ్యోతి న్యూస్) :** వైరా గ్రేట్ విజన్ క్లబ్ 2025. 26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా జాల పుల్లారావును ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా జాల పుల్లారావు, ఉపాధ్యక్షురాలుగా జాల మహాలక్ష్మి, సెక్రటరీగా గంగవరపు కిషన్ రాయి, ట్రెజరర్ ఉయ్యూరి రామకృష్ణ, జిఎంటి కోఆర్డినేటర్ గా కట్టా శేఖర్ బాబు జిఎస్టి కోఆర్డినేటర్ గా మచ్చ రామారావు, జి ఈ టి కోఆర్డినేటర్ గా ఎలమద్ది శ్రీనివాసరావు వీఆర్వోగా కొర్లకుంట నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు శ్రీకాంత్ తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ ఉం ద్రు వరలక్ష్మి చింతోజు నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# ప్రభుత్వం ఇచ్చిన పేద దళితుల భూములకు దారి కరువు

**తిరుమలాయపాలెం, మే 8, ప్రజా జ్యోతి :** పేదల భూముల పై పెద్దల కన్ను పడింది. ఒకప్పుడు కమ్యూనిస్టులు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి భూములను పంచిన పరిస్థితి ఉండేది. కమ్యూనిస్టులు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడేవారు వారి లక్ష్యం భూమిని సామాజికరించడం, పేద ప్రజలకు పంచడం లక్ష్యంగా ఉండేది కానీ తిరుమలాయపాలెం మండల పరిధిలో దమ్మాయిగూడెం గ్రామంలో దీనికి పూర్తి విరుద్ధంగా జరుగుతుంది దళితులను, బీసీలను ఎంతో ఆప్యాయతగా అక్కున చేర్చుకొని వారి జీవనాన్ని మార్చి జీవనోపాదులు కల్పించవలసిన కమ్యూనిస్టు పార్టీ నేతలు కొందరు బూర్జువ పార్టీలతో చేతులు కలిపి ప్రభుత్వం ఇచ్చిన సుమారు 100 ఎకరాల భూమికి దారి లేకుండా చేసిన ఘటన దమ్మాయిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడెం గ్రామం నుండి కేశవపురం పోయే డొంకదారిలో సుమారు మూడు నాలుగు వందల ఎకరాల భూమి సేద్యానికి నోచుకోకుండా బీడు భూములు తలపిస్తున్నాయి. భక్త రామదాసు ప్రాజెక్టు నీళ్లు రాకముందు బీడు భూములుగా ఉన్న భూములు ఇప్పుడు పాడిపంటలతో కలకలలాడుతుంటే దమ్మాయిగూడెం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ నేతలతో విద్దూరంగా ఉంది 100 ఎకరాలు వ్యవసాయ సాగుకు భూములు నోచుకోకుండా బీడు భూములుగా దర్శనమిస్తున్నాయి. దమ్మాయిగూడెం గ్రామంలో ఓ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు దళితుల భూములకు, బీసీ, ఓసి భూములకు దారి లేకుండా కంపచేసి తన రాక్షస




ఆనందం పొందుతున్నాడు. రైతులు స్వచ్ఛందంగా వారి భూముల నుండి వారి సొంత ఖర్చులతో రోడ్డు నిర్మాణం చేపడుతున్న కానీ రోడ్డు పనులను ముందుకు పోనీయకుండా అడ్డుకునే పరిస్థితి ఏర్పడి ఆ రోడ్డు నిర్మాణం జరిగితే ఆ రైతులు వారి భూములను సాగు చేసుకుంటే ఆ కమ్యూనిస్టు నాయకుడికి ఆ రైతులు కూలి పని చేయటం మానేస్తారని, అలాగే వారి భూములకు రేట్లు పెరిగితే వారు తన మాట వినరని . మూర్ఖత్వంతో వారి అభివృద్ధిని అడ్డుకోవాలని చూడటం సరైనది కాదు. గ్రామపంచాయతీ ఎన్నికల ముందు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మారుమూల ప్రాంతాలకు రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే డొంక రహదారుల పనులకు టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వేల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఇలాంటి నాయకులు అడ్డుపడుతుంటే పనులు జరగట్లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అడ్డుపడుతున్న నాయకులకు అధికారులు నోటీసులు ఇచ్చి రహదారి ఏర్పరచాలని స్థానిక రైతులు ప్రజలు కోరుతున్నారు.

## జస్వీ స్టీల్, హెూమ్ నీడ్స్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కూసుమంచి, మే 8 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలో జుజ్జులరావు పేటపేట గ్రామానికి చెందిన శ్రీరాముల నాగేశ్వరరావు నూతనంగా ఏర్పాటు చేసిన జస్వి స్టీల్ హెూమ్ నీడ్స్ షాప్ షాపును గురువారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్ను మోహన్ రావు, జుజ్జులరావుపేట మాజీ సర్పంచ్ మందడి పద్మా వెంకటరెడ్డి,నాయకులు బారి వీరభద్రం,జనార్దన్ గౌడ్, కనతాల నాగయ్య, బానోత్ శ్రీను, శ్రీరాముల అచ్యుత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, మే 8, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలం లోని పలు గ్రామాలలో గురువారం పర్యటించారు. ఆచార్లగూడెం, బోదులబండ గ్రామాలకు చెందిన నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సైన్యం చూపిన ధైర్యం దేశానికి గర్వకారణం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

## ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ


**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రస్థావరాలపై దాడి చేసి భారత సైన్యం చూపిన ధైర్యం దేశానికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. టీపీసీ ఆదేశానుసారం గురువారం నగరంలో భారత్ ఆర్మీకి మద్దతుగా సంజీవరెడ్డి భవనం నుండి అమరవీరుల స్థూపం వరకు శాంతియుత సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు,కార్పొరేటర్లు, ప్రస్తుత,మాజి ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్ లో దాగిన ఉగ్రమూకలపై రుద్రతాండవమాడి, సింధూర్ ఆపరేషన్ విజయవంతంగా ముగించి సుమారు 80 మంది ఉగ్రవాదులను హతమార్చిందని అన్నారు.పాక్ లోని ఉగ్రవాద సంస్థలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు యావత్తు దేశ ప్రజలు గర్వపడేలా చేశాయని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి భారతీయ పౌరుడు భారత సైన్యానికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఆపరేషన్ సింధూర్ పాల్గొన్న ప్రతి సైనికుడికి అభినందనలు తెలియజేశారు.జై హింద్ జై భరత్ అంటూ నినాదాలు తీశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఏ ఐ సీ సీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,నల్లమల వేంకటేశ్వర్లు, సాధు రమేష్ రెడ్డి,టి పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల




సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, కమర్తపు మురళీ, రావూరి సైదుబాబు, గజ్జల లక్ష్మీ వెంకన్న,కొప్పేర సరిత ఉపేందర్,పల్లెబోయిన భారతీచంద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికానాయుడు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముదుముంతల గంగరాజు యాదవ్, కమతం రామకృష్ణ,వాసిం, మార్కెట్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఫజల్,నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహారావు,మహమూద్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,బొమ్మ ఉదయ్, యూసఫ్,చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప ,ఊరుకొండ చంద్రిక, సుగుణ,బిక్కసాని స్వరూప, బలుసు లక్ష్మీ, రమాదేవి భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, యాసబోయిన శ్రీశైలం,నూకారపు వేంకటేశ్వరరావు, గడ్డికొప్పుల ఆనందరావు, నాగటి చంద్రం, భాస్కర్, ఆదర్శ నాయుడు, బెజ్జం గంగాధర్, క్రాంతి, కిరణ్, ఆర్ కె, ఇబ్రహీం, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలకూర నాగార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధురాలు ఉన్నం భారతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

**తిరుమలాయపాలెం, మే 8, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కేశ్వాపురం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధురాలు ఉన్నం భారతమ్మ ఇటీవల మృతి చెందగా వారి దశ దిన కర్మ సందర్భంగా భారతమ్మ. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, రాయల రాజా, యడ్లపల్లి నవీన్, పద్మనాబుల సుధాకర్ , పూసులూరి నరేందర్, బెల్లం శ్రీనివాస్, కొప్పుల అశోక్, ఉన్నం రాజశేఖర్, షేక్. కరీం, నల్లబెల్లి లింగన్న, సుదర్శన్, తాత రవీందర్,



చామకూరు రాజు, పరికపల్లి చంద్రశేఖర్, బోడ మంచ నాయక్, జక్కుల వీరన్న, వీరెల్లి నవీన్, ఏటూర్కురు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ వల్లే మాదిగలకు న్యాయం జరిగింది

## రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి

**కూసుమంచి, మే 8 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ రెడ్డి వల్ల మాదిగల న్యాయం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే న్యాయం జరుగుతుందని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడమర్తి రవి అన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై పిడమర్తి రవి హాట్ కామెంట్స్ చేశారు. కూసుమంచి మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ 30 సంవత్సరాల మాదిగల నిర్విరామ పోరాట ఫలితంగా మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి వల్ల మాదిగలకు న్యాయం జరుగుతుంటే ఆంధ్రప్రదేశ్‌లో మందకృష్ణ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రోస్టర్ పాయింట్ 6 శాతం కాకుండా 7 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మందకృష్ణ మాదిగ కృషి చేయాలని సూచించారు. వర్గీకరణ విజయోత్సవ సభకు ప్రతి ఇంటి నుండి ఒకరు వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వర్గీకరణ జీవో వచ్చిన తర్వాత, తెలంగాణలో కూడా జిల్లాల వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పిడమర్తి రవి ప్రకటన చేశారు. అదేవిధంగా ఆంధ్రలో ఎస్సీ వర్గీకరణలో చంద్రబాబు నాయుడు వల్ల మాదిగల అన్యాయం జరిగిందన్నారు. వర్గీకరణ ఉద్యమం చేసింది మాదిగలైతే లాభం జరిగింది ఆంధ్రలో మాలలకు అని అన్నారు. రోస్టర్ లో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిచేయాల్సిందిగా చంద్రబాబు నాయుడుని కోరుతున్నామని తెలిపారు. ముందు నుంచి మాదిగలు మీ కూటమిలో భాగస్వామ్యం ఉన్నప్పటికీ మీరు మాదిగలను విస్మరించడం అన్యాయం, ఇప్పటికైనా మీరు దాని సరిచేయాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. 2026లో జరిగే జనాభా లెక్కల్లో ఆంధ్రాలో జిల్లాల వారిగా వర్గీకరణతో పాటు తెలంగాణలో కూడా జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని కోరుతున్నామని తెలిపారు. అదేవిధంగా మే నెలలో పెరేడ్ గ్రౌండ్ లో విజయోత్సవ సభ జరపాలని మేము ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తా ఉన్నామని కోరారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో ఎస్సీ వర్గీకరణ విజవోత్సవ సంబరాలు చేస్తున్నామని, గురువారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి లో స్వీట్లు పంపిణి చేసి, సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, పాలేరు నియోజకవర్గం అధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్ మాదిగ, జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్, విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, శ్రీనివాస్, నందిపాటి గురువయ్య, నందిపాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు

### మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**కూసుమంచిద, మే 8 (ప్రజా జ్యోతి) :** ఆధార్‌తో దేశంలో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య యూనికోడ్ ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రకటనలు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటల్ లైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్టర్ నిర్మించబడుతుందని ఆమె తెలిపారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఫార్మర్ రిజిస్టర్లో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కులను కల్పించలేదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించటం జరుగుతుందని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు అమలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయటం జరుగుతుంది పిఎం కిసాన్ లబ్ధిదాలకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్టర్లో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సంబంధించిన పథకాలు అయినా రైతు భరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఫార్మర్ రిజిస్టర్ కి ఏ రకమైన సంబంధం లేదు. రైతు విశిష్ట సంఖ్యను ఫార్మర్ ఐడి పొందుటకు మీ ఆధార్ , భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ లింకు చేయ బడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీప వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడి కి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని ఆమె తెలిపారు .ఫార్మర్ రిజిస్ట్రేషన్ రెండు పద్ధతులు చూసుకోవచ్చు అని ఒకటి మీ దగ్గర ఉన్న మీసేవ సెంటర్లో ,లేదా మీ సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద చేసుకో వచ్చని ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి తెలిపారు.

# ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జనాభా ఆధారంగా అవసరమైన నూతన పి.హెచ్.సి, సబ్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, ఆసుపత్రి భవనాలు, కూలిపోయే స్థితిలో ఉన్న పి.హెచ్.సి, సబ్ సెంటర్ల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులకు అవసరమైన సిబ్బంది మంజూరు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. షెడ్యూల్ ట్రైబ్ ఏరియాలో రెండు అంబులెన్స్ సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు.సబ్ సెంటర్ నుంచి పి.హెచ్.సి. కు ఎంత సమయంలో చేరుకుంటున్నామో పరిశీలించి నివేదిక అందిస్తే, దాని ప్రకారం అంబులెన్స్ లను మంజూరు చేస్తామని అన్నారు. మొబైల్ ఎన్.సి.డి. సెంటర్ లను మంజూరు చేస్తామని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150 వరకు పెంచుకునేందుకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని, జనరల్ ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం, ఆసుపత్రి ఓ.పి., ఐ.పి. వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్, ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ఉమ్మడి జిల్లాల ఆసుపత్రులకు తప్పనిసరిగా ఎం.ఆర్.ఐ. ఉండాలని అన్నారు.ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. వాస్కులర్ సెంటర్ కు కావలసిన అదనపు సౌకర్యాలు మంజూరు జరుగుతుందని అన్నారు. డయాలసిస్ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని అన్నారు. వైద్య కళాశాలలో బాయ్స్ హాస్టల్, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్, స్టాఫ్ క్వార్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు.వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో మంత్రి చర్చించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్ హాస్టల్ కు అవసరమైతే అదనపు భవనం తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాకు వచ్చే వైద్య పరికరాల నిర్వహణ పకడ్బందిగా ఉండాలని అన్నారు. వైద్య కళాశాలకు అత్యవసరంగా కావలసిన బస్సులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని అన్నారు. వైద్య శాఖ మరింత సమర్ధవంతంగా పని చేయాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి 12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్లు, 2 బస్సులు, రెండు 108 సర్వీసులు, 4 పి.హెచ్.సి. ల వద్ద 102 సర్వీస్ ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. 12 సబ్ సెంటర్ భవనాల పున:నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో అత్యవసరంగా ఎం.పి.హెచ్.ఏ.(ఎం)లు, రేడియాలజిస్ట్ , ఫార్మాసిస్టు, గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన బస్తీ దవాఖానా అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ద్వారా చేసే వైద్య చికిత్సలు 3 రెట్లు పెరిగాయని, పాలేరు, సత్తుపల్లికి మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో స్టాఫ్ కోసం సవరించిన జిఓ విడుదల చేయాలని కోరారు. పాలేరు నర్సింగ్ కళాశాల భవనం 85 శాతం పూర్తయిందని అన్నారు. నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, బయోమెట్రిక్ అటెండెన్స్, బెడ్ దగ్గర వైద్యులు సరైన సమయం ఉండేలా చూస్తున్నామని అన్నారు. సీనియర్ సిటిజన్ కోసం ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నామని అన్నారు. బ్రెస్ట్ మిల్క్ సెంటర్ సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ విక్రమ్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులుగా రంగా సత్యనారాయణ



**తల్లాడ(వైరా), మే 8 (ప్రజా జ్యోతి న్యూస్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ఉపాధ్యక్షులుగా ఐదో వార్డుకు చెందిన ప్రముఖ దాల్మిల్ యజమాని 2025.26 సంవత్సరానికి గాను రంగా సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ క్లబ్బు డైరెక్టర్స్ ఉంద్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పెనుగొండ ఉపేందర్ రావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు వైరా లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రంగా సత్యనారాయణ ను మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని సత్యనారాయణ కోసూరు శ్యామ్ పుప్పాల అనంతరామయ్య పులికృష్ణార్జునరావు ఏపూరి రాజారావు ఏడు నూతల బుచ్చి రామారావు రాయపూడి వెంకటేష్ దోసపాటి రవి కట్ల సురేష్ కొల్ల రాంబాబు షేక్ లాల్ అహ్మద్ అభినందించారు అనంతరం క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రెటరీ అబ్బూరి రమేష్ నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు రంగా సత్యనారాయణ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా ఆర్టిఏ నెంబర్ గజ్జెలి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి శ్రీ పువ్వల దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు, ఖమ్మం పిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ దొబ్బల సౌజన్య, సేవాదళ్ అధ్యక్షులు గౌస్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎస్కె హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి,కమ్మర్తపు మురళి, ఓ బీసీ సెల్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ చోటే బాబా,బాణాల లక్ష్మణ్, ఓబీ సెల్ ఉపాధ్యక్షులు మాదారపు హరినాథ్ జిల్లా ఓబీసీలు కార్యదర్శి శ్రీ బొమ్మిడి శ్రీనివాస్, కమతం రామకృష్ణ, జెర్రిపోతుల అంజని, తదితరులు పాల్గొన్నారు.

# 10న టి.జి.ఆర్.జే.సి. సెట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు

### ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మే10న టి.జి.ఆర్.జే.సి. సెట్ నిర్వహించనున్న పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని (27) పరీక్షా కేంద్రాల సమీపంలో సెక్షన్ 163 బి.ఎన్. ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని, 200 మీటర్ల రేడియస్ లో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లు మూసి వేయాలని తెలిపారు. మే10న ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 2-30 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

